**⁝ ధ ను ర్మా సో త్స వ మ్ ⁝ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ⁝**

**⁝ రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 18.12.2021 ⁝**

**⁝ గానం : శ్రీమతి బి. చిన్నమ్మ దేవి, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల ⁝**

**01.** పల్లవి : తన తిరుమేనాకాశము తగులగ వ్యాపింప చేసి ।
ఘన తిరువడిచే ముల్లోకముల కొలుచు స్వామి పాడి ।
దాసభూతుల మగు మేము తలచు వ్రతమునకు మున్నుగ ।
వాసిమీర స్నానమిపుడు చేసిన దుర్భిక్ష మడగు ॥

॥ తన తిరుమేనాకాశము ॥

**02.** చరణం : మాస మాసమునకును ముమ్మారులు వర్షించు చుండ ।
వాసిగ పెరుగును ఎర్రని వరి పైరులు వసుధ యందు ॥

॥ తన తిరుమేనాకాశము ॥

**03.** చరణం : చెలువు గొలుపు ఎర్ర కలువ చేరి అళులు నిదురింపగ ।
హాళిని మత్స్యంబు లెల్ల హాయిగ ఎగిరెగిరి పడును ॥

॥ తన తిరుమేనాకాశము ॥

**04.** చరణం : రెండు చేతులను పిండిన కుండ నింపు ఔదార్యము ।
కలిగిన గోగణములచే ఎంతయొ సంపత్తు కలుగు ॥

॥ తన తిరుమేనాకాశము ॥

\- - -